కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 05 ఫిబ్రవరి 2024 10పేజీలు



# చెరువు శిఖం కబ్జా పై కన్నెర్ర!

సూర్య-పెద్దపల్లిరూరల్



(వివరాలు 8లో)



# ప్రాణ సంకటంగా మారిన డంపింగ్‌యార్డ్

- శ్వాస కోస వ్యాధుల బారిన పడుతున్న పిల్లలు వృద్దులు
- పల్లె ప్రకృతి వనానికి శాపంగా మారిన డంపింగ్ యార్డ్

సూర్య చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక కర్ణకుంట ఆవరణలో గత కొన్ని సంవత్సరాలుగా పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా గ్రామ వీధుల నుండి సేకరించిన చెత్తను ప్రతిరోజు పల్లె ప్రకృతి వనం ప్రక్కనే పోగుచేసి రెండు మూడు రోజులకొకసారి చెత్తను కాల్చడంతో దాని నుండి వచ్చిన పోగస సమీప ఇళ్లలో చేరి ప్రజల ప్రాణాలకు ముప్పుగా వాటిల్లుతుంది కాలనీవాసులకే కాకుండా పొగ గాలిలో కలిసిపోయి గాలి ద్వారా ఊరిలో వాడవాడలా విస్తరించడంతో అటు పిల్లలకు వృద్ధులకు శ్వాస కోస వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు రెండు మూడుసార్లు స్థానిక గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేయగా గ్రామపంచాయతీ పాలకవర్గం గానీ సిబ్బంది గానీ పట్టించుకోలేదని ఊరిలో స్మశాన వాటిక కూడా ఇండ్లకు దగ్గరలో నిర్మించడం వల్ల శవాలాను కాల్చడంతో వాసనతో భరించలేకపోతు న్నామని

(మిగతా 2లో)

## అన్నీ ఉద్యోగాల్లోకెల్లా

# పోలీస్ ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నది

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

- కరీంనగర్ సాయుధ బలగాల అనువల్ మొబిలైజషన్ ముగింపు
- రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పథకాల అందజేత

సూర్య కరీంనగర్ ప్రతినిధి



అన్నీ ఉద్యోగాల్లోకెల్లా పోలీస్ ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదని, దాన్ని నిర్వహించాలంటె ఫిసికల్ ఫిట్‌నెస్‌తో పాటుగా మానసికంగానూ ధృడంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతిఅన్నారు.ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో పనిచేసే సాయుధ బలగాల పోలీసులకు నిర్వహించు అనువల్ మొబిలైజషన్ పది రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం నాడు ముగిసింది. ఈ సందర్బంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ మాట్లాడుతూ ఈ శిక్షణలో ఆర్మ్ ఫోర్స్ కి సంబంధించి బేసిక్ ట్రైనింగ్ లో నేర్పించే అంశాలన్నిటిపైనా పరేడ్ , డ్రిల్, ఆయుధాల వినియోగం, ఫైరింగ్ మొదలగు అంశాలన్నిటి పై తిరిగి అవగాహనా



(మిగతా 2లో)

# ప్రజల సొమ్ము వృధా....!!

- వృధాగా రైతు బజార్ భవనం

సూర్య, హుజురాబాద్




రాజుల సొమ్ము.... రాళ్లపాలు.... ప్రజా ఉపయోగం కోసం నిర్మించిన రైతు బజార్ భవనం వినియోగంలో లేకపోవడంతో కోట్లాది రూపాయల ప్రజా సొమ్ము వృధా కావడమే కాకుండా ఈ ప్రాంతంలోని చిరు దుకాణాల బతుకు అగమ్య గోచరంగా మారింది వివరాల్లోకి వెళ్తే.... హుజురాబాద్ పట్టణం మధ్యలో ఉన్న ప్రాంతంలో గతంలో కూరగాయల మార్కెట్, వారసంత, మటన్ మార్కెట్ ఒకే ప్రాంతంలో ఉండేది. సుమారు 50 ఏళ్ల పైన నుండి నడిచే కూరగాయల మార్కెట్ హుజురాబాద్ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా అందుబాటులో ఉండేది. కూరగాయల మార్కెట్ చుట్టూ గ్రామపంచాయతీ వారు వేసిన షట్టర్లలో వివిధ చిరు వ్యాపారాల వారు తమ దుకాణాలను నడుపుకునేవారు, కూరగాయల మార్కెట్, మటన్ మార్కెట్ ఆనుకొని ఉండే ప్రాంతాల్లో అనేక

(మిగతా 2లో)

# వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు

- తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్
- బిజెపి ప్రభుత్వం పదేళ్లుగా దేశాభివృద్ధి కోసం శ్రమిస్తుంది..
- కాంగ్రెస్ ఎంపీ సురేష్ దేశ విభజన వ్యాఖ్యలు దుర్మార్గం..



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం పదేళ్లుగా ఎంతో శ్రమించిందని,లక్ష్యంతో పని చేసిందని, వికసిత్ భారత్ సంకల్పంతో అడుగులు వేస్తుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్ అన్నారు. ఆదివారం

(మిగతా 2లో)

# నాడు అనుబంధ గ్రామం..నేడు అభివృద్ధిలో ఆదర్శం

## - 'ప్రగతి' పరుచుకున్న 'లక్ష్మి' పూర్ - సర్కారు సాయం.. సమస్యలు దూరం

## - నేడు నంది అవార్డు అందుకున్న మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

నాడు అనుబంధ గ్రామంగా పెద్దగా గుర్తింపుకు నోచుకోని ఆ పల్లె నేడు జిల్లాలోని గ్రామాలకు ఆదర్శంగా మారింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి కార్యాచరణలో భాగంగా కాల్వశ్రీరాం పూర్ మండలంలో నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన లక్ష్మీపూర్ గ్రామం పల్లె ప్రగతి కార్యక్ర మంతో రూపురేఖలు మారిపోయి అభివృద్ధి పథం లో నిలిచింది. సామూహిక మరుగుదొడ్లు, రోడ్లు, గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా వీధిలైట్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలతో గ్రామం కొత్త శోభను సంతరించుకుంది. ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ స్వచ్ఛత, పరిశుభ్రత పనులతో ఆదర్శంగా నిలుస్తుంది. నేడు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేసి మహానంది జాతీయ గౌరవ పురస్కారంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డిని మెమెంటో అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**నాడు అనుబంధ గ్రామం.. నేడు అభివృద్ధిలో ఆదర్శం.**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామా నికి లక్ష్మీపూర్ పల్లె అనుంబంధంగా ఉండేది. 2018 ఆగష్టు 2న గ్రామ పంచాయతీగా ఏర్పా టైంది. 2019 జనవరి 25న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బండ రవీందర్ రెడ్డి గ్రామ సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో మొత్తం జనాభా 620 ఉండగా, 312 మంది పురుషులు, 308 మంది స్త్రీలు ఉన్నారు.172 కుటుంబాలు నివసిస్తు న్నాయి. గతంలో ఉమ్మడి పంచాయతీగా ఉన్న సమయంలో నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంది. నూతన పంచాయతీగా ఏర్పడ్డ తర్వాత పల్లె ప్రగతిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు రూ. 10 లక్షల నిధులను మంజూరు చేస్తున్నది.







**ఒక కోటి 20 లక్షల తోపలు అభివృద్ధి పనుల నిర్మాణం..**

గ్రామానికి వచ్చిన నిధుల నుంచి 10 శాతం సుమారు ఒక లక్ష రూపాయలు గ్రీన్ కు బడ్జెట్ కేటాయించారు. గ్రామంలో నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఇద్దరు పారిశుధ్య కార్మికులకు రూ.2,04,000 ఏడాదికి చెల్లిస్తు న్నారు. చెత్త సేకరణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్, ట్యాంకర్ ను కొన్నారు.తడి, పొడి చెత్త సేకరణకు 150 చెత్త బుట్టలను పంపిణీ చేశారు. గ్రామంలో వార్డుల వారీగా చెత్త కుండీలు ఏర్పాటు చేయించారు. గ్రామంలో రూ.12లక్షలతో వైకుంఠ ధామం, రూ.5 లక్షలతో మొక్కల పెంపకం కేంద్రం, రూ.2.50లక్షలతో సెగ్రిగేషన్ షెడ్డు, రూ.2 లక్షలతో పల్లె ప్రకృతి వనాన్ని నిర్మించారు. రూ. 50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేశారు. మొదటి విడుత పల్లె ప్రగతిలో భాగంగా గ్రామం లో మురికి కాల్వలను మోరము పోసి నింపి వేశారు. గ్రామంలో ప్రధాన రహదారి ఇరువైపులా 50 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, 200 మీటర్ల థర్డ్ లైన్ వైర్లను సరిచేసి, 62 ఎల్ ఈడీ విద్యుత్ బల్బులు బిగించారు. సుమారు గ్రామంలో ఒక కోటి 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశారు. లక్ష్మీపురం నూతన గ్రామపంచాయతీ గా ఏర్పడిన నాటు నుండి అభివృద్ధిలో పరుగులు పెడుతుంది.





**పరిశుభ్రతతో రోగాలు దూరం..**

గ్రామంలో గతంలో సామూహిక మరుగు దొడ్లు లేక బహిరంగ మలమూత్ర విసర్జనతో పలువురు రోగాల బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. పల్లె ప్రగతిలో భాగంగా ఇంటింటా, సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. వాటిని వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతో సీజనల్ వ్యాధులు దూరమయ్యాయి. గ్రామస్తులు ఆరోగ్యంగా ఉంటున్నారు.

**-అందరి సహకారంతో గ్రామాభివృద్ధి.**
**గ్రామ మాజీ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి.**



పంచాయతీ పాలకవర్గం, అధికారుల, గ్రామ ప్రజల తోడ్పాటు చేదోడు వాదోడుతో గ్రామ అభివృద్ధి చేసాను. గతంలో మా గ్రామం ఉమ్మడి పందిళ్ళ లో ఉండేది. ఆ సమయంలో నిధులు సరిగా వచ్చేవి కావు నూతన పంచాయతీగా ఏర్పడిన అనంతరం పల్లె ప్రగతిలో భాగంగా జనాభా ఆధారంగా గ్రామానికి వస్తున్న నిధులతో పలు సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాము. మా సమక్షంలో నూంతన గ్రామపంచాయతీ నిర్మాణం చేసుకున్నాము. పంచాయతీ పాలకవర్గం సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసాం గల్లి గల్లికి సిసి రోడ్డు వేయించాం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశాను. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం.నేడు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా నంది అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.

# ప్రజల సొమ్ము వృధా....!!



మంది వ్యాపారస్తులు జీవనం గడిపేవారు. వారసంత కూడా ఈ ప్రాంతంలోనే ఉండడంతో వ్యాపారస్తులు ప్రజలతో ఎప్పుడు సందడిగా ఉండేది. హుజురాబాద్ జనాభా నానాటికి పెరుగు తుండడంతో అప్పటి సర్పంచులు, కూరగాయల మార్కెట్ లో సిసి వేశారు. కాగా వర్షం వచ్చిన ప్పుడు కూరగాయల వ్యాపారస్తులు వర్షపు నీటిలోనే కూరగాయలను అమ్మేవారు. చిరు వ్యాపారస్తుల కోసం కూరగాయల మార్కెట్ లో గద్దెలు నిర్మించాలని లేదా వ్యాపారస్తులకు అనుకూలంగా నిర్మాణాలు చేపట్టాలని అప్పటి నాయ కులను ప్రజలు కోరేవారు. కాగా 2020లో కూరగా యల మార్కెట్ స్థలంలో 1.26 కోట్ల రూపాయల వ్యయంతో రైతు బజార్ ను అప్పటి ప్రభుత్వం నిర్మించింది. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు బజార్లు అక్టోబర్ 21. 2020లో అప్పటి మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించారు. కూరగాయల మార్కెట్ స్థానంలో రైతు బజార్ నిర్మించడంతో ప్రజల కష్టాలు తీరుతాయని భావించినప్పటికి వారి ఆశ తీరలేదు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు బజార్ ఉన్నప్పటికీ స్థానికంగా ఉండే వ్యాపారులకు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులకు మధ్య సఖ్యత లేకపోవ దంతో వారు తమ కూరగాయలను తీసుకొని సూపర్ బజార్ ఏరియాలో కూరగాయలను అమ్మేవారు. మార్కెట్ ను రైతు బజార్ లో వ్యాపారులు ఉండి అమ్మే విధంగా చేయడానికి అప్పటి మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ప్రయత్నించినప్పటికీ సమన్వయ లోపంతో అది సఫలం కాలేదు. కోట్లాది రూపాయల ఖర్చుతో రైతు బజార్లు నిర్మించి వృధాగా ఉన్నప్పటికీ దానిని ఉపయోగించడం అధికారులు చేయకపోవడంతో ప్రస్తుతం మార్కెట్ మున్సిపల్ కార్యాలయ సమీపంలో రోడ్ల పైన నిర్వహిస్తున్నారు. రైతు బజార్ ఆవరణలో నిర్మించిన టాయిలెట్ సైతం నిర్వహణ పర్యవేక్షణ లేకపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంతో నిండిపోయింది. గురువారం అంగడి రోజున ఆ ప్రాంతంలోని ఇండ్ల ముందు దుకాణాల ముందు కూరగాయలను ఉంచి విక్రయిస్తున్నారు. ముందు ఆలోచన లేకుండా రైతు బజార్లు కోట్లాది రూపాయలతో అధికారులు ఎందుకు నిర్మించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంతే కాకుండా మల్టీ మార్కెట్ ను సైదాపూర్ రోడ్ లో కూడా కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నారు. ప్రజా అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం నిర్మించడం తప్పనిసరి అయినప్పటికీ వివిధ కారణాలవల్ల ఆ భవనాలు నిరుపయోగంగా మారితే దాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో ఆలోచిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. వృధాగా రైతు బజార్ భవనం ఉండడం కన్నా దానిని ప్రభుత్వ అవసరాలకు మారే ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగిస్తే కొంతమేర బాగుంటుందని పలువురు కోరుతున్నారు. కాగా రైతు బజార్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చిరు వ్యాపారస్తులు కూరగాయల మార్కెట్ లేకపోవడంతో ప్రజలు రాక తమకు గిరాకీలు లేక వ్యాపారాలు నడవడం లేదని, కనీసం దుకాణం కిరాయి కట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వాధికారులు, మున్సిపల్ పాలకవర్గం స్పందించి సరైన నిర్ణయం తీసుకొని ఉదయం పూట మార్కెట్ ను రైతు బజార్ లోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటే ఈ ప్రాంతంలోని చిరు వ్యాపారులు బతుకుతారని, ప్రజలకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారు కోరుతున్నారు. ఏది ఏమైనా కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు బజార్ ను సద్వినియోగం చేసే విధంగా ఆలోచనలు చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.



# ప్రాణ సంకటంగా మారిన డంపింగ్ యార్డ్

(మొదటి పేజి తరువాయి)

కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా పక్కనే పల్లె ప్రకృతి వనంలోనే చెట్లు పొగకు ఎండిపోతున్నాయని పల్లె ప్రకృతి వనంకు కూడా డంపింగ్ యార్డ్ శాపంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇంత జరిగినా అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు డంపింగ్ యార్డ్ ని అలాగే స్మశాన వాటికని ఊరికి దూరంలో గల ప్రభుత్వ భూమిలోకి మార్చుతే బాగుండునని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్ ను వెంటనే మార్చుతే బాగుంటుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు

# వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు

(మొదటి పేజి తరువాయి)

కరీంనగర్‌లో పార్లమెంట్ ప్రవాస్ యోజన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడు తూ ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల మోడీ ప్రభుత్వ ఆలోచన విధానాలు, దేశ అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో సత్ఫలితానిచ్చాయన్నారు. ప్రధానంగా దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని, త్వరలోనే ప్రపంచంలోనే భారతదేశాన్ని మూడవ స్థానానికి తీసుకెళ్లేలా ప్రణాళికతో ముందుకు కొనసాగుతుందన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వంపై దేశ ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని , అందుకే దేశంలో రాబోయేది ఔరేక్ బార్ మోడీ సర్కారన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పని అవుట్ అయిందని దేశంలోని అనేక పార్టీలను కలుపుకొని ఏర్పాటైన ఇండియా కూటమి విచ్ఛిన్న స్థితిలో ఉందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కెసిఆర్ బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వం పోయి కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వం రావడం బాధాకరమన్నారు. తెలంగాణ సంపదను నాడు బిఆర్ఎస్ దోచుకుంటే, నేడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ దోచుకునే పనిలో ఉందన్నారు. ఏకంగా జాతీయ కాంగ్రెస్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫండింగ్ చేసే స్థితిలో ఉందని, రాహుల్ యాత్ర కోసం టీఎస్ రిజిస్ట్రేషన్ పేరిట కోట్ల విలువ చేసే లగ్జరీ బస్సును ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి మన సంస్కృతి సాంప్రదాయాలు నచ్చవని, దేశ ప్రజల ఆలోచన లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిర్ణయాలు ఉంటాయన్నారు. అందుకే పార్టీ ఎంపీ సురేష్ దేశ విభజన వ్యాఖ్యలు చేశారని, ఆయన వ్యాఖ్యలు దుర్మార్గమని మండిపడ్డారు. దేశంలో అధికారంలోకి రాని కాంగ్రెస్ , బిఆర్ఎస్ లకు ఓటు వేయడం దండుగని ఆయన అభిప్రాయపడ్డారు. జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారతీయ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ పార్లమెంటు ప్రబారి మీసాల చంద్రయ్య పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కాంటెస్టెడ్ అసెంబ్లీ అభ్యర్థులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, చెన్నమనేని వికాస్ రావు, రాష్ట్ర నాయకురాలు గంగ్ర నళిని, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ ఉద్యోగాల్లోకెల్లా పోలీస్ ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నది

(మొదటి పేజి తరువాయి)

కల్పిస్తామన్నారు. మొబిలై జషన్ ముగింపు సంద ర్భంగా ఆరు ప్లాటూన్‌లతో కూడిన పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాటూన్ కమాండర్‌గా రిజర్వు ఇన్స్పెక్టర్ మోడెమ్ సురేష్ వ్యవహరించి అద్భుతంగా పరేడ్ ప్రదర్శించార న్నారు. నిత్యం పని ఒత్తిడిలో వుండే సిబ్బందికి ఇటువంటి శిక్షణ కార్యక్ర మాలు మరింత ధృడంగా ఉండేలా ఎంతో దోహద పడతాయన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరచిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బందికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందించినందుకుగాను పలువురు పోలీస్ ఉత్తమ సేవలందించిన పలువురు పోలీసు అధికారులు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు సేవా పతకాలను ప్రకటించింది. జిల్లాలో 22 మందికి తెలంగాణ రాష్ట్ర సేవా పథకం, ముగ్గురికిగాను ఉత్క్రిష్ట సేవా పథకం, ఇద్దరికీగాను అతి ఉత్క్రిష్ట సేవా పథకాలు ప్రకటించబ డ్డాయి.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కి చెందిన ఏఎస్సై సయ్యద్ అంజద్, కరీంనగర్ వన్ టౌన్ కి చెందిన హెడ్ కానిస్టేబుల్ పి రవీందర్‌లకు అతి ఉత్క్రిష్ట సేవా పథకాలు లభించగా, మానకొండూర్, కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లు ఏ తిరుపతి, ఎన్ ప్రవీణ్ కుమార్ లకు ఉత్క్రిష్ట సేవ పథకాలు లభించగా, ఏఎస్సైలకు స్పెషల్ బ్రాంచ్ నందు పనిచేస్తున్న నూరుద్దీన్, ట్రాఫిక్ లో పని చేస్తున్న లక్ష్మా రెడ్డి, అబ్దుల్ రజాక్, రామడుగు లో పనిచేస్తున్న గౌస్ ఖాన్, కరీంనగర్ రూరల్ లో పనిచేస్తున్న కిషన్, దామోదర్ రావు, కొత్తపల్లిలో పనిచేస్తున్న మల్లయ్య ,కరీంనగర్ టూ టౌన్ లో పనిచేస్తున్న గోపాల్ రెడ్డి, ఆర్మ్ రెసెర్వ్‌లో పనిచేస్తున్న సయ్యద్ మొయినుద్దీన్, మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు జమ్మికుంటలో పనిచేస్తున్న సారంగధర , రామడుగులో పనిచేస్తున్న జీవన్ రెడ్డి, చిగురుమామిడిలో చేస్తున్న శ్రీనివాస్,తిరుపతి, కరీంనగర్ టూ టౌన్‌లో చేస్తున్న సంపత్, ఆర్మ్ రిజర్వ్ లో పనిచేస్తున్న తిరుపతి , వీరాస్వామి, కొత్తపల్లి లో పనిచేస్తున్న శ్రీశైలం, ఇల్లందకుంట లో పనిచేస్తున్న శ్రీనివాస్ ఎల్ ఎం డి లో పనిచేస్తున్న లింగారెడ్డి, ఆర్మ్ రిజర్వు లో పనిచేస్తున్న కానిస్టేబుల్ చంద్రమౌళి లకు తెలంగాణ రాష్ట్ర సేవా పథకాలు లభించాయి. ఆయా పథకాలను ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీస్ చేతుల మీదుగా వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు సి రాజు (పరిపాలన) , లక్షినారాయణ (శాంతి భద్రతలు), ఏసీపీ లు నరేందర్ (టౌన్), కరుణాకర్ రావు (రూరల్ ), జీవన్ రెడ్డి (హుజురాబాద్), శ్రీనివాస్ (స్పెషల్ బ్రాంచ్), ప్రతాప్ (ఏ ఆర్), లతో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య జగిత్యాల టౌన్**

మున్నూరు కాపుల కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్,యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరే దశరథం,ప్రధాన కార్యదర్శి మహేందర్ లు ప్రభుత్వంను కోరారు.ఆదివారం హరి నర్సయ్య ,పుప్పాల నారాయణ పటేల్ల స్మారక భవన్ లో జిల్లా మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లను కలిసి పలు సమస్యల పరిష్కారానికి



వినతిపత్రం సమర్పించామన్నారు. మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్ లో మున్నూరు కాపు భవన్ నిర్మాణం కోసం 5 ఎకరాల స్థలం,నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని,కాంగ్రెస్ పార్టీ ఇవ్వబోతున్న నామినేటెడ్ పోస్టుల్లో మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని ,బీసీ డీ గ్రూపు లో ఉన్న మున్నూరు కాపులను బీసీ ఏ గ్రూపు లోకి మార్చాలని, ప్రతి జిల్లా కేంద్రంలో జిల్లా మున్నూరు కాపుల సంఘ భవనాలకు స్థలాలు,నిధులు మంజూరు చేయాలని, ఆ వినతిపత్రంలో కోరామన్నారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక రమేష్, జిల్లా మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండారి విజయ్,కార్యదర్శి క్యాస రఘునందన్ రెడ్డి, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు చింత మనోహర్ పటేల్, మహిళాజిల్లా అధ్యక్షురాలు పి.విజయ, ప్రధాన కార్యదర్శి గంగం జలజ ,జిల్లా, డివిజన్, మండల ప్రతినిధులు పాల్గొన్నారు.






## క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గము ఎన్నిక ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా కుడుకల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మంద అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బొమ్మెల్ల శ్రీకాంత్, జాడి రాజా రాణి, ట్రెజరీ బొడ్డు సురేష్, జాయింట్ సెక్రెటరీలుగా టి పురుషోత్తం, జే.లక్ష్మి, బి రాధ, జి రవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డి రాజ్ కుమార్, ఎం కార్తీక్, బి సాయి, ఎండి నదీమ్, ఎం రవీందర్, బి రవి, పబ్లిసిటీ సెక్రెటరీ వి వెంకటేష్, కే శ్రీశైలం లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కుడుకల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాల కాలంగా కాంట్రాక్టు పద్ధతిలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు మినిమం పే స్కేల్ అమలు చేస్తూ, రెగ్యులరైజేషన్ చేయాలని, గతంలో విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ప్రమాదంలో గాయపడిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా బోయినిపెల్లి శ్రీధర్ రావు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్య సంఘం జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడిగా బోయిన్పల్లి శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శిగా బి. మహదేవ్, కోశాధికారిగా కృష్ణ ప్రసాద్ , జిల్లా గౌరవ అధ్యక్షుడుగా భోగా రవి ప్రసాద్,ముఖ్య సలాదారులుగా దినేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన జిల్లా ట్రస్మా సమావేశంలో మొదటగా పరిమిత ప్రసాద్ రావు ఆధ్వర్యంలో మంతన్ 2024 పేరుతో విద్యా వ్యవస్థలో మార్పులు, పలు అంశాలు, సమస్యలపై చర్చించారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు అధ్యక్షతన జిల్లా ఎన్నికలు బృందావన్ గార్డెన్లో నిర్వహించారు. అసోసియేటెడ్ ప్రెసిడెంట్ గా ఆనంద్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎర్రండి ముత్యపు రాజిరెడ్డి, కే. మహేందర్, సిహెచ్. శ్రీధర్ లను ఎన్నుకున్నారు. అలాగే జిల్లా సహాయ కార్యదర్శులుగా గోపి, శంకర్ శర్మ, దయానంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాధర్, మల్లేశం, శ్రీనివాస్, స్పోక్స్ పర్సన్ గా ఉమాకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎం ఏ భారీ, ఎగ్జామినేషన్ సెక్రటరీగా అశోక్, కల్చరల్ సెక్రటరీగా గంగాధర్ లతోపాటు కార్యవర్గ సభ్యులుగా బి . నారాయణ, ఎన్. రాజు, ఏ. దయానంద్, ఆర్ . శ్రీనివాస్, ఎన్. రమేష్ ఈ. గంగాధర్, ఎం. శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రవీందర్రావు, రాబర్ట్, మహేష్ లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన ట్రస్మా కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. నూతన ట్రస్మా జిల్లా కార్యవర్గాన్ని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తదితరులు అభినందించారు.

## టీచర్స్ క్లబ్ అధ్యక్షుడిగా శివ ప్రసాద్

**సూర్య కోరుట్ల టౌన్:**



పట్టణంలోని టీచర్స్ క్లబ్ లో ఆదివారం జరిగిన ఎన్నికలలో క్లబ్ అధ్యక్షుడిగా అందె శివ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జుంబర్తి శంకరయ్య, రామారావు, ప్రధాన కార్యదర్శిగా కోగిల కృష్ణ, కోశాధికారిగా అంబటి భూమేశ్వర్, సహాయ కార్యదర్శులుగా ఎక్కలదేవి రవి, నడిగడ్డ రాజు ఆడిటర్లుగా దువ్వ సత్యనారాయణ, కృష్ణరాజన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హోటల్ సీజ్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఎదుట గల టౌన్ హాల్ లో ఒప్పంద నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనంద్ భవన్ హోటల్ ను ఆదివారం తెల్లవారు జామున మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెల్లవారుజామున 5 గంటలకు మున్సిపల్ అధికారులు టౌన్ హాల్ కు చేరుకొని అందులో పని చేస్తున్న సిబ్బందిని బయటకు పంపి సీజ్ చేశారు. నిబంధనలు విరుద్ధంగా టెండర్ దక్కించుకున్న నాటి నుండే నిర్వాహకులు నిర్వహణ తీరుపై అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆనంద్ భవన్ హోటల్ ను సీజ్ చేయడం జగిత్యాల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

## సస్పెన్షన్ ఎత్తివేత

**సూర్య కోరుట్ల టౌన్:**



బిజెపి మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యంపై ఆ పార్టీ విధించిన సస్పెన్షన్ ఎత్తివేసినట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పార్టీకి సత్యం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. క్రమశిక్షణతో పార్టీకి మరింత సేవ చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తన సస్పెన్షన్ ఎత్తివేసిన రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులను నిలదీసిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణం లో పారిశుధ్య నిర్వహణ సక్ర మంగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుంటే ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ సిబ్బంది ని తమ ఇంట్లో పని చేయించు కుంటున్నారని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణం లోని రెండవ వార్డ్ లో పర్యటించి సమస్య లు తెలుసుకో న్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ సిబ్బంది కి ప్రభుత్వఖజనానుండి చెల్లించిన డబ్బులు వెంటనే రికవరీ చేయాలని కమిషనర్ ను డిమాండ్ చేశారు. ఇక నుండి ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీమ్ ,నజీమోద్దీన్, ఎంబేరి సత్యనారాయణ, చిట్మెల్లి రంజిత్ ,ముజ్ బీత్ ,అప్సర్, ఇర్షాద్, హమీద్ ,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కుంగ్-ఫూ ఉపయోగపడుతుంది

**సూర్య ధర్మపురి**

కుంగ్-ఫూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతో పాటు, ఆత్మ రక్షణకు కుంగ్-ఫూ ఉపయోగపడుతుందని డ్రాగన్ స్వార్డ్ కుంగ్-ఫూ అకాడమీ ఫౌండర్ రాజమల్లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్ లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్-ఫూ ఆధ్వర్యంలో బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు, ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. 150 మంది విద్యార్థులకు బెల్ట్ లు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పొట్ట మీద బండ రాళ్ళను పగలగొట్టడం, శరీరంపై నుండి బైక్ నడపడం వంటి పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్-ఫూ అకాడమీ ప్రెసిడెంట్ రాజేందర్, జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్, సీనియర్ మాస్టర్లు రమణ, ముజాయిద్, చంద్రయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అంత్యక్రియకు హాజరై అనంతలోకానికి

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలం లోని డబ్బా గ్రామంలో రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే అమ్మక్కపేట గ్రామానికి చెందిన ఏలాల రవికాంత్ రెడ్డి వయసు 45 సంవత్సరాలు ఆదివారం రోజున మధ్యాహ్నం ఒంటిగంటకు డబ్బా గ్రామంలో తనకు తెలిసిన వ్యక్తుల యొక్క అంత్యక్రియలకు హాజరవుతూ డబ్బా గ్రామం నుండి అమ్మక్కపేటకి తిరిగి వస్తుండగా, ఎదురుగా డబ్బా గ్రామానికి చెందినటువంటి గరిగె ప్రసాద్ వయసు 50 సంవత్సరాలు డబ్బా గ్రామం వ్యక్తి అదే అంత్యక్రియలకు హాజరై చెరువు వద్ద నుంచి డబ్బా గ్రామానికి తిరిగి వస్తుండగా ఒకరినొకరు ఎదురుగా మోటార్ సైకిల్ తో గుద్దుకోవడంతో , రవికాంత్ రెడ్డి ని మెట్పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం ఆర్మూర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి భార్య రాజశేఖర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం అయినదని ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. మృతునికి 16 సంవత్సరాలు, 8 సంవత్సరాలు కల్గిన ఇద్దరు కుమారులు సంతానంగా కలరు.

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా సంపత్

**సూర్య హుజురాబాద్**



పెద్దపల్లి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా హుజురాబాద్ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్ ను నియమించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో యువకుల మద్దతు కూడగట్టుకుని కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలనే లక్ష్యంతో ఇంచార్జీలను అధిష్ఠానం నియమించింది. పార్టీ కోసం తాను చేసిన కృషిని గుర్తించి తనని ఇంచార్జిగా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి దివేది, రమేష్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు

**౹ కార్యకర్తలకు అండగా నేనుంటా౹ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు- కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**



**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి ఎవరూ వచ్చినా ఊరుకునేది లేదని, పార్టీ కార్యకర్తలకు అందరికీ అండగా నేను ఉంటానని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బిజేపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు, కార్యకర్తలు 100కు పైగా ఆదివారం కాంగ్రెస్ లో చేరగా వారికి ప్రణవ్ బాబు కంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి ఎన్నికల్లో నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా ఓట్లు వేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు. పార్టీలో అతర్గత విభేదాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పార్టీ కార్యకర్తలందరూ ఒక్కతాటిపై నడిచి పార్టీని పటిష్టపరు చుకోవాలని సూచించారు. అలాగే పార్టీ అభివృద్ధితో పాటు గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా పరిష్కరించు కునేందుకు తన సహకారం తీసుకోవాలని సూచిం చారు. అందరికీ అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన చల్లూరు, నర్సింహులపల్లి, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచులు క్యాదాసు రాజమల్లయ్య, రాచమల్ల కుమార్ తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులతో పాటు గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఏలె మధూసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, తాంద్ర లక్ష్మణ్ తో పాటు పలువురు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబును పలువురు శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్ రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, జీడి దేవేందర్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, సతీష్ గౌడ్, నల్ల కొండాల్ రెడ్డి, సాహెబ్ హుస్సెన్, గట్టయ్య, కోమల్ రెడ్డి, కుమార్, యాదగిరి, జైపాల్ రెడ్డి, హరీష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెట్ పల్లి లో లయన్స్ క్లబ్ రిజియాన్ మీట్

**సూర్య, మెట్ పల్లి**

లయన్స్ క్లబ్ రీజియన్ మీట్ సమావేశం పట్టణంలోనీ వై కన్వీన్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ రీజియన్ మీట్ కార్యక్రమంకు రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ముఖ్య అతిథిగా పి డి జి మల్టిపుల్ లియో చైర్పర్సన్ గోవిందా రాజు ఖండాల హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ 150 దేశాల్లో సేవా కార్యక్రమంలో ఉన్నాయని అదేవిధంగా లయన్స్ క్లబ్ పేదవారికి సహాయం స్వచ్ఛందంగా లయన్స్ క్లబ్ సభ్యులు చేస్తారని అన్నారు.వైద్య సేవలు, ఉచిత పంపిణీ కార్యక్రమం, సేవలు పేద బడుగు బలహీన వర్గాలకు ఏమి అవసరమో వారికి సేవా కార్యక్రమాల ద్వారా అందించడం జరుగుతుంది అనీ తెలిపారు.అలాగే ఈరోజు ఈ కార్యక్రమం పట్టణంలో జరగడం, నేను రావడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయని కొనియాడారు.ఇటీవల క్యాన్సర్ పై అవగాహన సదస్సు ఈరోజు ఇక్కడ జరుగుతున్న లయన్స్ 12 క్లబ్బులు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన నిర్వహించడం జరిగిందని అన్నారు. భారతదేశాన్ని కాక ప్రపంచ దేశాలను భయపెడుతున్న కేన్సర్ పై ప్రతి లయన్స్ క్లబ్ అవగాహన కల్పించడం జరుగుతుందని ఇటువంటి కార్యక్రమాల గురించి లైన్స్ క్లబ్ వారు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్ పర్సన్ శివ శ్రీనివాస్, రీజనల్ మీట్ చైర్పర్సన్ వడ్డేపల్లి శ్రీనివాస్,ప్రమోద్ కుమార్, శివప్రసాద్,రెక్కల నారాయణరెడ్డి, శివరాజు కోదండ రామ్,నడిపెల్లి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్లు గంగుల మురళి, అల్లాడి శోభ, మెట్ పల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు,ఇల్లెందుల శ్రీధర్, జెడ్ సి గంగుల మురళి, మహాజన్ నర్సింలు,చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,గడ్డం శంకర్ రెడ్డి,నాంపల్లి శ్రీనివాస్, కోట గంగజీవన్,కటకం రాకేష్ 12 లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మానకొండూర్ నియోజవర్గ అభివృద్ధిలో బండి సంజయ్ నిధులు శూన్యం

**- నియోజవర్గ అభివృద్ధి వినోద్ కుమార్ తోనే సాధ్యం**

**- మాజీ శాసనసభ్యులు :రసమయి బాలకిషన్**

**సూర్య - మానకొండూర్**



మానకొండూరు నియోజకవర్గం పరిధి, లోని గ్రామాల అభివృద్ధికి కరీంన గర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ లక్ష రూపాయలు కూడా కేటాయిం చలేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోమవారం తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబోయే మానకొండూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరవుతున్నారని, ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి మానకొండూర్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ తోని అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వినోద్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గూడూరు సురేష్, మానకొండూరు మాజీ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, మానకొండూరు నియోజవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, దండు రాములు, ఎరుకల శ్రీనివాస్, పిండి సందీప్, ఆంజనేయులు, రఘు పాల్గొన్నారు..

## తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకుల ప్రవేశ నోటిఫికేషన్

**సూర్య, వీణవంక**

తెలంగాణ మోడల్ స్కూల్ వీణవంకలోని ఘన్ముకుల 2024 - 25 వ సంవత్సరానికి గాను 6 వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవని వీణవంక మండలం ఘన్ముకుల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 22 వరకు అని, 6 వ తరగతి తో పాటు 7 నుండి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని, దరఖాస్తు చేసుకోవాల్సిన వెబ్ సైట్ telanganams.cgg.gov.in ద్వారా స్థానిక మీ సేవా కేంద్రాలు లేదా ఇంటర్నెట్ సెంటర్లలో దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. పరీక్ష ఫీజు వివరాలు ఓసి విద్యార్థులకు రూ. 200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పి.హెచ్.సి, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు అని, 6 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఈనెల 7న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, 7 నుండి 10 వ తరగతి విద్యార్థులకు అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించబడునని, జమ్మికుంట, ఇల్లంతకుంట, శంకరపట్నం, హుజురాబాద్ మండలాల వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, లోకల్ వారితో భర్తీ కానీ సీట్లు నాన్ లోకల్ వారితో భర్తీ చేయబడునని ప్రిన్సిపాల్ తెలిపారు.



## సైకాలజిస్టుల సంక్షేమం కోసం సైకాలజిస్టుల కౌన్సిల్ ఏర్పాటు చేయాలి..

**సూర్య,కరీంనగర్ రూరల్**

సైకాలజిస్ట సంక్షేమం కోసం రాష్ట్రంలో వెంటనే కౌన్సిల్ను ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోత్కూరి రాంచందర్ అన్నారు.. రేకుర్తిలోని సాన్వి డిఫెన్స్ అకాడమీ జూనియర్ కళాశాలలో తెలంగాణ సైకాలజిస్ట్ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సైకాలజిస్టకు కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఎన్నో మార్లు గతప్రభుత్వానికి ప్రతి పత్రం అందజేసిన పట్టించుకోలేదని వాపోయారు .. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైన కౌన్సిల్ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరారు. సమాజంలో నెలకొన్న మానసిక రుగ్మతులను రూపుమాపుటకు మనస్తత్వ శాస్త్రం ఎంతో ప్రాముఖ్యత నెలకొన్న నేపథ్యంలోఇంటర్, డిగ్రీ పీ జీ కళాశాలలో మానసిక శాస్త్రాన్ని ఒక సబ్జెక్టుగా భోధించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మన సంఘం అభివృద్ధి కోసం సైకాలజిస్టు కృషి చేయాలని, అలాగే సభ్యత్వాన్ని పెంచి ప్రజలకు అందుబాటు సేవలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలు ఆవిష్కరించారు.. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఏగ్రాామల్లేశం అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పున్నం చందర్,సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అదేపు వేణు కరీంనగర్ ,సిరిసిల్ల కార్యదర్శిలు సోరుపాక ఐలయ్య, ఎ ఈశ్వర్ కె.అనిత, నాగేశ్వర్, వి సతీష్ కుమార్, అబ్దుల్ అజీజ్, భుమేష్, శ్రీనివాస్ సైకాలజిస్టు కళాశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరాధ్య దైవం మంత్రి శ్రీధర్ బాబు

**-రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని ప్రజల ఆరాధ్య దైవమైన మంత్రి శ్రీధర్ బాబు అని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ మాట్లాడారు. గతంలో పూటకో పార్టీ మార్చింది నువ్వు కాదా... పుట్ట మధు... అని విమర్శించారు. మంథని మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో సౌమ్యుడైన, మంథని ప్రజల ఆరాధ్య దైవమైన మంత్రి శ్రీధర్ బాబు పై, కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలను పుట్ట మధు ఒక్కసారి ఆత్మ పరిశోధన చేసుకోవాలని సూచించారు. రాజకీయాలంటే ప్రజలకు సేవ చేయడమని, ఒక్కసారి ఎమ్మెల్యే అయితే నే నువ్వు రాజకీయం పేరుతో అక్రమంగా కోట్లు సంపాదించడం నిజం కాదా అని ప్రశ్నించారు. రాజకీయం అంటే నీలా హత్యలు చేయడం కాదని తెలుసుకోవాలన్నారు. రాజకీయ నాయకుడు అంటే ప్రజా సేవకుడని, ఆ సేవకుడు మా శ్రీధర్ బాబు అని అలాంటి మచ్చలేని మనిషి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తే మంథని నియోజకవర్గ ప్రజలు పుట్ట మధు ను రాజకీయంగా భూస్థాపితం చేస్తారన్నారు.



## శ్రీ శివాలయ, ధ్వజ ప్రతిష్ఠ మహెూత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహా గణపతి, పార్వతి సమేత మహాలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ, శివాలయ ధ్వజ స్తంభ ప్రతిష్ట మహెూత్సవం ఈ నెల 16 నుండి 19 వరకు నిర్వహించే ఆహ్వాన పత్రికను ఆలయ చైర్మన్ వాల శైలజా బాలకిషన్ రావు తో పాటు మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లా రెడ్డి, ఆదిరెడ్డి, పొదిల రమేష్, నారాయణ, కుమార్, శ్రీను తో పాటు గ్రామస్తులు ఆవిష్కరించారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

**- దొంత రమేష్**

**సూర్య, హుజురాబాద్**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దే విజయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలగొట్టాలని అనుకోవడం టిఆర్ఎస్ నాయకులకు సరికాదని అన్నారు. ప్రజలు తిరస్కరించడం వల్లనే అధికారం కోల్పోయామనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తించుకోవాలని అన్నారు. ప్రభుత్వంపై ఈర్ష్యతో టిఆర్ఎస్ నాయకులు ఏది పడితే అది మాట్లాడం సరైన పద్ధతి కాదని, ఇది మార్చుకోవాలని అన్నారు.

## మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన కన్నురి ఓదెలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి మైదం భారతి -వరప్రసాద్ పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. అదే విధంగా రూ.2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, మాజీ ఎంపీటీసీ కన్నూరి విజయ -నర్సింగరావు, పొన్నం సత్యనారాయణ గౌడ్, గోడిసెల సంతోష్, కన్నూరి శ్రీకాంత్, కన్నూరి వంశీ, బొడ్డు కిషన్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం నెలకు 26000 చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పి ప్రేమ్ పావని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సర్వసభ్య సమావేశం పద్మశాలి కళ్యాణ భవనంలో నిర్వహించారు.జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి కళ్యాణ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్వసభ్య సమావేశం



నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు పి ప్రేమ్ పావని హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల ను రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు గుర్తించి వారికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.వంట కార్మికుల అక్రమ తొలగింపులను ఆపాలని సంవత్సరానికి రెండు జతల యూనిఫాంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నియామక పత్రాలు అందించి గుర్తింపు కార్డులు అందజేయాలని కొత్త మెనూ ప్రకారం వంట చేయాలి అంటే కనీస వేతనం రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వంట సరుకులు అందిస్తామని టెండర్లు పిలిచినందున వంట సరుకులతో పాటు గ్యాస్ సిలిండర్లు వంట పాత్రలు కోడిగుడ్లు తదితర వస్తువులన్నీ వెంటనే ఇవ్వాలని వారి డిమాండ్



చేశారు 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 3 లక్షలు ఇవ్వాలని ప్రమాద బీమా కింద పది లక్షలు చెల్లించాలని పావని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మీసం లక్ష్మణ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,ఉపాధ్యక్షుడు సామల మల్లేశం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్,గుంటి వేణు, దోర్నాల భూపాల్ రెడ్డి,దొంతుల శ్రీహరి,అజ్జు వేణు, కదారి రాములు,పంతం రవి పాల్గొన్నారు.






## ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం
### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం ఉంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేముల వాడ రూరల్ శాత్రజ్ పల్లి గ్రామంలో రజక సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వేములవాడ లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం ఉంటుందని అన్నారు గ్రామంలోని అన్ని సమస్యలను త్వరలో పరిష్కరించుకుందామని అన్నారు..ప్రతి కుల సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని కమ్యూనిటీ హాల్‌లతో పాటు సంఘ భవనాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. మిగతా గ్యారంటీలను త్వరలోనే అమలు చేస్తామన్నారు.

## మహా జాతర ఏర్పాట్లపై 6 న సమీక్ష

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వచ్చే నెల 7 వ తేదీ నుంచి 9 వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర ఏర్పాట్లపై ఈ నెల 6 వ తేదీన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఈ ఓ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఆలయ ఓపెన్ స్లాబ్ లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూలా వెంకట రవీందర్ రెడ్డి,

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మూలా వెంకట రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం నియామక పత్రాన్ని అందజే శారు. మూలా వెంకట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించ డానికి కృషిచేసిన జిల్లా ప్రెసిడెంట్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు, తన నాయకత్వంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా క్రీడాకారులు కు పండ్లు పంపిణీ చేసిన వర్షిత్ గౌడ్

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన బండారి వర్షిత్ గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని క్రికెట్ క్రీడాకారులకు ఆదివారం రోజు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, యువకులువర్షిత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం

**సూర్య రుద్రంగి**



రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో రుద్రంగి మండలం మానాల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన విద్యార్థి గుర్రపు అజయ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో మాజీ సర్పంచ్ అల్లూరి మానస, గ్రామస్తులు అజయ్ నీ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో గుర్రపు అజయ్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని అజయ్ ప్రతిభ నేటి విద్యార్థులకు ఆదర్శమన్నారు. అజయ్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లూరి మానస, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, వీడీసీ చైర్మన్ రవీంధర్, నాయకులు జక్కు మోహన్, వంశీ, దిలీప్, లక్ష్మీనారాయణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్లా జిల్లా కోర్టులో ఫోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియామకమైన సందర్భంగా చిన్ననాటి మిత్రుడు పెంట శ్రీనివాస్ ను ఆదివారం రోజున తన చిన్ననాటబాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన బాల్య మిత్రులు తనకు సన్మానం చేయడం చాల సంతోషంగా ఉందనివృత్తిలో భాగంగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నాడు, అనంతరం స్నేహితులతో కలిసి చిన్ననాటి బాల్య స్మృతులను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు,తమ బాల్య మిత్రుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పని చేయడం చాల ఆనందంగా ఉందని, మరిన్ని విజయాలు సాధించాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ బాల్యమిత్రులు మేడికాల అంజయ్య, మరాఠీ దామోదర్, ఉప్పుల మహేశ్ అజిబాబు, అజిత్ పాష, పోతరాజు రవి, ఎడ్ల వెంకటేశం, కట్ట రాములు, కత్తి రాజుగౌడ్, రవితేజ, మేడిశెట్టి ప్రభకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న భక్తుల దాహం తీరుస్తున్న ఇంజనీరింగ్ విభాగం

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిరంతరాయంగా భక్తుల దాహార్తి తీరుస్తూ, భక్తుల సౌకర్యార్థం మంచినీటి త్రాగునీటిని అందిస్తూ భక్తుల మన్ననలు పొందుతున్నారు ఇంజనీరింగ్ విభాగం సెక్షన్ ఈఈ రాజేష్, ఏఈ రామ కిషన్ రావు సిబ్బంది. సమ్మక్క సారక్క దర్శనార్థం వేములవాడ గుడికి భక్తులు పోటెత్తడంతో రాజన్న భక్తులకు తాగునీటితోపాటు దర్శనంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల సమవృద్ధికరణ చేస్తూ భక్తులతో భేష్ అనేలా సేవలు చేస్తు పలువురి మన్ననలు పొందుకుంటున్నారు.

## వేములవాడలో ఘనంగా మున్నూరు కాపు నిత్యన్న దాన సత్రం వార్షికోత్సవం

**సూర్య వేములవాడ టౌన్**

శ్రీ రాజరాజేశ్వర మున్నురుకాపు నిత్యాన్నదాన సత్రం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. అనంతరం కొండ దేవయ్య మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా సత్ర భవనాన్ని గొప్పగా ప్రారంభించుకున్నమని గుర్తు చేశారు. మున్నురు కాపుల అభివృద్ధి కోసం 25 సంవత్సరాల నుండి కష్టపడు తున్నామని భవిష్యత్తులో మున్నురుకాపు కార్పొరేషన్ చైర్మన్ గా సేవలందించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రభుత్వం తరపున కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. మున్నురుకాపు బిడ్డ అసెంబ్లీ లో అడుగుపెట్టడం హర్షణీయం అన్నారు, అలాగే తీన్మార్ మల్లన్న కు ఎమ్మెల్సీ పదవి వచ్చేలా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సభ్యుల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగు తరాల అపూర్వ కుటుంబ సమ్మేళనం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఇప్పటివరకు మనం ఎవరెవరియో ఆత్మీయ సమ్మేళనాలు చూసా కానీ ఇప్పుడు మనం చూడబోయేది ఒక వంశంలోని నాలుగు తరాలను ఒక్కచోట చేర్చిన అపూర్వ ఘట్టం ఇది.చిన్నప్పటి స్నేహితులంతా ఒక్కచోట చేరిన ఆత్మీయ సమ్మేళనం కాదు కుల సంఘము,మత సంఘము ఆత్మీయంగా కలిసిన ఘట్టం అంతకన్నా కాదు.నాలుగు తరాల ఒక వంశాన్ని ఒక్కచోట చేర్చిన అపూర్వ సమ్మేళనం ఇది..... ఈ ఘట్టానికి సిరిసిల్ల వేదిక అయింది.ఇంటి పేరుతో



ప్రారంభమయ్యే మహేష్ ని వంశం మొత్తం ఒక్కచోట చేరిన అపూర్వ గట్టమీది. దీనికి సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం వేదికయింది. బోయిన్పల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన మహేశుని వంశం నాలుగు తరాల మనుషుల్ని ఒకచోటకు చేర్చారు.అనంతపల్లి లో ప్రారంభమైన మహేశుని వంశం వటవృక్షంలో పెరిగి ఎక్కడెక్కడో స్థిరపడ్డ వాళ్లంతా ఈరోజు ఒక్కచోటకు చేరారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన మహేశుని శంకరయ్య రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాగా అతని మదిలో తట్టిన చిన్న ఆశ నేడు నెరవేరింది. తన వంశంలో పుట్టిన ప్రతి కుటుంబా న్ని తట్టి లేపి ఈ వేదికకు రప్పించాడు.కలుసుకు న్న వారంతా ఒక్కసారిగా నిప్పెరపోతూ మీరు వాళ్లు కదా..పలానా వాళ్ల బిడ్డవు కదా.... మీ తాత నాకు తెలుసు అంటూ ఆప్యాయంగా పలకరించు కోవడం వంటి



దృశ్యాలు కనువిందు చేశాయి. ఒకరినొకరు ఆలింగనాలు చేసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తమ వంశం ఇంత పెద్ద వంశమా అంటూ ఆనంద డోలికల్లో మునిగి పోయారు.ఈ కార్యక్రమంలో మహేశుని సపరివార బంధువులు ఆడపడుచులు,ఆత్మీయ బంధువులు పాల్గొన్నారు.మహేశుని శంకరయ్య, లక్ష్మీనారాయ ణ,రమేష్,తిరుపతి, రంజిత్ కుమార్ లు ప్రధాన భూమిక పోషించి బంధు వర్గాలని ఒక తాటిపై తెచ్చి వేడుకలు విజయవంతం చేయుటలో కృషి చేశారు.

# పేదవాడికి సైతం నాణ్యమైన సేవలను అందించండి

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ - తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ సదస్సు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సమాజంలో ఏ రంగానికి లేని గౌరవం ఒక్క వైద్య వృత్తికే ఉందని, అందుకే డాక్టర్లను ప్రత్యక్ష దేవుళ్లుగా భావిస్తూ "వైద్యో నారాయణో హరి" అని పిలుస్తుంటారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ బైపాస్ సమీపంలోని "వి" కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ ఆర్థోపెడిక్ డాక్టర్ అసోసియేషన్ 9వ సదస్సుకు బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ గురువారెడ్డి, బంగారుస్వామిసహా పలువురు డాక్టర్లు హాజరైన ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ సర్జన్స్ 9వ సదస్సును కరీంనగర్ లో నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది. మూడు రోజులుగా జరుగుతున్న ఈ సదస్సులో భాగంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. మాములుగా ఇట్లాంటి కాన్ఫరెన్స్ లు ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్ కత్తా వంటి మెట్రో నగరాల్లో పెడతారు. ఇంత గొప్ప కాన్ఫరెన్స్‌ను నా పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్ లో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. నిత్యం బిజీబిజీగా ఉండే డాక్టర్లంతా వెయ్యి మందికి పైగా ఇక్కడ ఒకేచోట కలవడం కూడా మామూలు విషయం కాదు. ఢిల్లీ ఎయిమ్స్, ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, కోల్ కత్తా వంటి నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేరుగాంచిన సర్జన్స్ ఇక్కడికి వచ్చి ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న మార్పులను, లేటెస్ట్ టెక్నాలజీని, కొత్త కొత్త సర్జరీ పద్దతులను ప్రాక్టికల్ గా వివరిస్తూ జూనియర్ డాక్టర్లకు అనేక విషయాలపై అవగాహన కల్పిస్తుండటం గొప్ప విషయం. దీనిద్వారా పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిర్వహించే సర్జరీలపై కూడా మారుమూల ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగే అవకాశముందనీ అన్నారు.



## ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే కఠోర కృషి అవసరం

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే పట్టుదల, కృషితో పాటు కఠోర సాధన అవసరమని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాల్మీకి ఆవాస వసతి గృహాన్ని ఆదివారం ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకు ధనిక తేడా పేద తేడాలు ఉండవని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు రావాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు ఏర్పరుచుకుంటే జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే పట్టుదల, కృషితో పాటు కఠోర సాధన అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డ్రైవర్ నాగన్న విద్యార్థులకు ఒక రోజుకు సరిపడా భోజనాన్ని కావలసిన 3016/- రూపాయలను ఎస్పీ చేతులమీదుగా వాల్మీకి ఆవాస సేవా భారతి బాధ్యులకు అందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్ రావు, భీమ్ రావ్ ,డిఎస్పీ లు వెంకటస్వామి,రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు అభివృద్ధికి కృషి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**సూర్య వేములవాడ**

మున్నూరు కాపులు అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి మున్నురుకాపు నిత్యాన్నదాన సత్రం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దశాబ్ది వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభు త్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న హాజర య్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధ ర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న భక్తులకు వసతితో పాటు, నిత్యాఅన్నదానం చేస్తూ నేడు 11 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సంద ర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. 10 సంవత్సరాల క్రితం మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా సత్ర భవనాన్ని గొప్పగా ప్రారంభించుకున్నమని గుర్తు చేశారు. మున్నూరు కాపులు వ్యవసాయం చేస్తూ దేశ, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో కూడా తమ పాత్ర నిర్వర్తిస్తున్నారని అన్నారు. మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం తరపున కూడా సహాయ సహకారాలు అందిస్తారని, త్వరలోే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. మున్నూరు కాపులు ఏకం అయినప్పుడు మాత్రమే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు.రాబోవు ఎన్నికల్లో మనం అందరూ కలసిగట్టుగా ఉంటూ రాజకీయంగా ముందుకు పోవాలని అన్నారు.. రానున్న రోజుల్లో శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన సత్రం ద్వారా కొనసాగుతూ అభివృద్ధి పథంలో కొనసాగాలని కోరారు. కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు శిఖం కబ్జాపై కన్నెర్ర!

**- న్యాయం చేయాలన్న ముదిరాజ్‌లు -మట్టి పోసి చదును**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని తుర్కల మద్దికుంట గ్రామంలోని బొబ్బిలి కుంట ప్రక్క కు రెండు ఎకరాలు కొందరి చేతుల్లో కబ్జాకు గురైంది. శిఖం భూమి లో మట్టి పోసి చదును చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ లు మాట్లాడుతూ గత 40 ఏళ్ల క్రితం 40 ఎకరాలు బొబ్బిలి కుంట క్రింద , 5 ఎకరాలు శిఖం క్రింద ముదిరాజ్ లకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గుర్తించి ఇచ్చారు. మత్స్య పారిశ్రామిక సహకార సోసిటీ ఆధ్వర్యంలో 300 కుటుంబాలు జీవనోపాధి కొనసాగిస్తున్నామని తెలిపారు.15 రోజుల క్రితం కొంత మంది అక్ర మార్కులు పట్టా భూమి అని రెండు ఎకరాల భూమి అక్రమ మించారు. అసైన్డ్ భూమి నుంచి మట్టి తరలించి చదును చేశారు. అడ్డుకుంటే కేసులు నమోదు చేశారు. కోర్టు ఆర్డర్ తెచ్చి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు పట్టించుకోని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార అధ్యక్షుడు రాసకొండ శ్రీనివాస్, కార్యదర్శి కనకట్ల స్వామి, ఉప అధ్యక్షుడు ముత్యాల చంద్రయ్య, కలవెన చంద్రయ్య, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, సభ్యులు ఐ



లయ్య, ఆర్. శంకర్, రాచకొండ రవి, ఎం. పి. రవి, ఎం. తిరుపతి, చంద్రమౌళి, భూమయ్య, కీర్తి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం దర్శనానికి పోటెత్తారు. సమ్మక్క భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు. ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పట్టణంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది.



# కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలు

## -రిటైర్డ్ అయిన కార్మికులకు క్వార్టర్ ఖాళీ తో సంబంధం లేకుండా సర్వీస్ గ్రాట్యుటీ చెల్లించాలి

## -ఏఐటీయుసీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, రంగు శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఏఐటియుసి కి గుర్తింపు పత్రం ఇవ్వకుండా యాజమాన్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, వెంటనే గుర్తింపు పత్రం ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, ఆర్జీ-1 బ్రాంచ్ సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కారుణ్యం ద్వారా అన్ ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్ లకు మెడికల్ ఫిట్ అయినప్పటికీ వీటీసీ కి పంపేందుకు ఉద్యగ నియామక పత్రాలు నాలుగు నెలలు గడిచినా ఇవ్వలేదని , వీరికి నియామక పత్రాలు ఇవ్వాలని సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘం జనరల్ మేనేజర్ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా నిరుద్యోగులు సింగరేణిలో క్లర్క్ లు, ఇతర ఉద్యోగాల నియామకాల్లో సెలెక్ట్ చేసి



ఒకరోజు డ్యూటీ చేసిన తరువాత ఆర్డర్ కాఫీ వాపసు తీసుకొన్న యాజమాన్యం ఇంతవరకు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. నియామక పత్రాలు ఇవ్వడం లో ఆలస్యం ఎందుకు జరుగుతుందో ఆరాతీస్తే సుమారు 600 పైగా ఉద్యోగాలు ప్రభుత్వంతో ఇప్పించాలని యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని తెలిసిందని, ఇది సరైన విధానం కాదని, సింగరేణిలో మళ్లీ రాజకీయ జోక్యం పెరిగిపోతుందని వారు ఆరోపించారు. ఆర్జీ-1 ఏరియాలో లో రిటైర్డ్ కార్మికులను క్వార్టర్ ఖాళీ పేరుతో షెడ్డు ఉందనే కారణం చూపుతూ క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఎస్టేట్ డిపార్ట్మెంట్ అధికారులు రిటైర్డ్ కార్మికులకు సర్వీస్ గ్రాట్యుటీ ఇవ్వకుండా నెలల తరబడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా, గ్రాట్యుటీ డబ్బులు చెల్లించకుండా అడ్డుకుంటున్న ఎస్టేట్ అధికారుల పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. గుర్తింపు సంఘంగా ఏఐటీయుసి గెలిచింది కార్మిక సంక్షేమం కోసం, సంస్థ పరిరక్షణ కోసమని కార్మికుల సమస్యల పరిష్కారం లో యాజమాన్యం ఇబ్బందులు పెడితే గుర్తింపు సంఘం గా చూస్తూ ఊరుకోమని ఉద్యమాలు చేపడుతామని మరోమారు హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, సోహేల్, ఎం.చక్రపాణి, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, ఎన్.రామకృష్ణ రావు, గొడిశల నరేశ్, ఉప్పులేటి తిరుపతి, ఎ. నగేష్, పొన్నాల వెంకటయ్య, సదా మల్లేశ్, ఆరెల్లి రాజేశ్వరరావు, బిట్టి వెంకటేశ్వర్లు, పొన్నాల లక్ష్మి నారాయణ, దాసరి శ్రీనివాస్, చంద్రమోహన్, బండారి శ్రీనివాస్, కొత్త రాజయ్య, తోట హరిప్రసాద్, బోడకుంట కనకయ్య, గంగారపు చంద్రయ్య, శనగల శ్రీనివాస్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం మండల గౌరవ అధ్యక్షులు,అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలో ఆదివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సమక్షంలో మండల సమావేశం నిర్వహించి ఉద్యమకారుల ఫోరం శంకరపట్నం మండల గౌరవ అధ్యక్షులు చెరుకు వెంకటేష్, అధ్యక్షునిగా దేవునూరి అంకుష్ ను ఏకగ్రీవంగా నియమించినట్లు ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి ఓ ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఎవరు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి గౌరవ అధ్యక్షులు వెంకటేష్ మండల అధ్యక్షులు అంకుష్ కు శుభాకాంక్షలు తెలుపుతూ నమ్మకంతో తమ నియామకానికి కృషిచేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, తోటి ఉద్యమకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు , కన్నబోయిన తిరుపతి, రాసమల్ల శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, వోడ్నాల శ్రీనివాస్, అలవాల కోటి, పచ్చిమట్ల సుధాకర్, నిమ్మశెట్టి వీరాస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బొంతుపల్లిలో వ్యవసాయ కూలి మృతి

**సూర్య, వీణవంక**



తగు జాగ్రత్తలు పాటించకుండా తోటకు గడ్డి మందు కొట్టి మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..... వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన చొప్పరి అనిల్(21) తండ్రి శంకరయ్య జనవరి 25న జున్నుతుల ఇంద్ర రెడ్డి కూరగాయల తోటకు గడ్డి మందు పిచికారీ చేయుటకు కూలీ పనులకు వెళ్ళాడు. అదే రోజు రాత్రి భోజనం చేసి పడుకోగా వాంతులు చేసుకోగా, దగ్గరలో గల ఆర్ఎంపి డాక్టర్ వద్ద చికిత్స చేయించుకొని ఉదయాన్నే జమ్మికుంట లోని ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడి నుండి కరీంనగర్ లోని అక్షయ ఆసుపత్రికి అక్కడి నుండి మెరుగైన వైద్యంకు ఈనెల 3వ తేదీన ఉదయం హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి లో చేర్పించారు. చికిత్స పొందుతూనే అదే రోజు రాత్రి చనిపోయాడు. మృతుడు గడ్డి మందు పిచికారీ చేస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన గడ్డి మందు స్ప్రే చేసినప్పుడు దాని వాసన ముక్కు ద్వారా పీల్చుకోవడంతో ఆరోగ్యం చెడిపోయి చనిపోయాడని మృతుని అన్న చొప్పరి రాజ్ కుమార్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు.



# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## -సిఅండ్ఎండి ఎన్.బలరాం చేతుల మీదుగా...

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం (Reg No. 330/2021) నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సిఅండ్ఎండి ఎన్. బలరాం నాయక్ ఆవిష్కరించారు. సింగరేణి గిరిజన ఉద్యోగ సంఘ సమస్యల మీద రిప్రజెంటేషన్ ఇవ్వడం కూడా జరిగింది. ముఖ్యంగా నూతనంగా నియామకం పొందిన సింగరేణి గిరిజన బదిలీ వర్కర్లు ఎవరైతే 190 అండర్ గ్రౌండ్ మాస్టర్లు పూర్తి చేసుకున్నారో వారికి జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ఇవ్వాలని, అదే విధంగా ఆర్జీ-1 ఏరియాలోని తిలక్ నగర్ మరియు విఠల్ నగర్ లో పాతబడిపోయి ఉపయోగం లో లేని పాత క్వార్టర్లను రిపేర్ చేసి అక్కడ పనిచేస్తున్న 70 మంది గిరిజన బదిలీ వర్కర్లకు కేటాయించాలని కోరారు. ఈ విషయం పై సిఎండి, డైరెక్టర్లు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమస్యని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు సత్యనారాయణ రావు, ఎన్.వి.కే.శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి,అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గోళ్ళ రమేష్ , రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కర్ణ, వాంకుడోత్ శివ,సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు, భూపాలపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య గణేష్ మరియు అజ్మీర శంకర్ నాయక్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి , జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ , మందమర్రి సెక్రటరీ అంగోతు రవి కుమార్ , ఉపాధ్యక్షుడు తిరుపతి , శ్రీరాంపూర్ ఏరియా కు చెందిన దిలీప్ కుమార్ , ఆర్జీ-1 ఏరియా కు చెందిన చందర్ , ప్రవీణ్ కుమార్,నవీన్ తో పాటు వివిధ ఏరియాలకు చెందిన మొత్తం 40 మంది గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య బోయినపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్నం పేట వద్ద ఆదివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కి తరలించినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ ఐ తన సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రత్నంపేట గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ %ూ 23 ు%2200 గల వాహనం ఎదురుగా రావడం వల్ల దాన్ని ఆపి ఇసుక రవాణ కు ప్రభుత్వ అనుమతి పత్రాలను చెక్ చేయగా ఏలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేనందున ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్న ప్రభుత్వం

**సూర్య చందుర్తి**



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ కట్టుబడి ఉండని జెడ్పిటిసి నాగం కుమార్ అన్నారు, చందుర్తి మండలం రామా రావు పల్లె గ్రామంలో బీరప్ప ఆలయం వద్ద సిడిపి నిధులు 1,50,000 రూపాయలతో వేసిన బోరు మోటర్ ను ఆదివారం అయిన ప్రారంభించారు, ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అడగగానే బోరు మోటర్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మేకల గణేష్, సింగిల్ విండో డైరెక్టర్లు అజయ్ రెడ్డి, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది బీరయ్య సంఘం నాయకులు తిరుపతి,మోహన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ని విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కి లేదని రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పైన, కాంగ్రెస్ పార్టీ పైన చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంథనిలో హత్యా రాజకీయాలు ప్రారంభించింది...హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందే పుట్ట మధు అనే విషయం మంథని ప్రాంత ప్రజలకే కాదు యావత్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. లాయర్ దంపతులను మిట్ట మధ్యాన్నం నడిరోడ్డుపై అమానవీయంగా హత్య చేయించిన విషయాన్ని ప్రక్కదారి పట్టించేందుకే నాకు ప్రాణభయం ఉందని నాటకాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల మంథనికి వచ్చి మాట్లాడిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సైతం ఈ విషయంలో ఫిర్యాదు చేసినట్టు వివరించారు. ఇప్పటికైనా పుట్ట మధు, అతని అనుచరులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

# క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గము ఎన్నిక ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా కుడుకల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మంద అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బొమ్మెల్ల శ్రీకాంత్, జాడి రాజా రాణి, ట్రెజరీ బొడ్డు సురేష్, జాయింట్ సెక్రెటరీలుగా టి పురుషోత్తం, జే.లక్ష్మి, బి రాధ, జి రవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డి రాజ్ కుమార్, ఎం కార్తీక్, బి సాయి, ఎండి నదీమ్, ఎం రవీందర్, బి రవి, పబ్లిసిటీ సెక్రెటరీ వి వెంకటేష్, కే శ్రీశైలం లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కుడుకల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాల కాలంగా కాంట్రాక్టు పద్ధతిలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు మినిమం పే స్కేల్ అమలు చేస్తూ, రెగ్యులరైజేషన్ చేయాలని, గతంలో విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మరియు ప్రమాదంలో గాయపడిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అంత్యక్రియకు హాజరై అనంతలోకానికి

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలం లోని డబ్బా గ్రామంలో రెండు బైకులు డీకొని ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే అమ్మక్కపెట్ గ్రామానికి చెందిన ఏలాల రవికాంత్ రెడ్డి వయసు 45 సంవత్సరాలు ఆదివారం రోజున మధ్యాహ్నం ఒంటిగంటకు డబ్బా గ్రామంలో తనకు తెలిసిన వ్యక్తుల యొక్క అంత్యక్రియలకు హాజరవుతూ డబ్బా గ్రామం నుండి అమ్మక్కపేటకి తిరిగి వస్తుండగా, ఎదురుగా డబ్బా గ్రామానికి చెందినటువంటి గరిగే ప్రసాద్ వయసు 50 సంవత్సరాలు డబ్బా గ్రామం వ్యక్తి అదే అంత్యక్రియలకు హాజరై చెరువు వద్ద నుంచి డబ్బా గ్రామానికి తిరిగి వస్తుండగా ఒకరినొకరు ఎదురుగా మోటార్ సైకిల్ తో గుద్దుకోవడంతో , రవికాంత్ రెడ్డి ని మెట్పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం ఆర్మూర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి భార్య రాజకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం అయినదని ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. మృతునికి 16 సంవత్సరాలు, 8 సంవత్సరాలు కల్గిన ఇద్దరు కుమారులు సంతానంగా కలరు.

# కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు

**- కార్యకర్తలకు అండగా నేనుంటా౹ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు - కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి ఎవరూ వచ్చినా ఊరుకునేది లేదని, పార్టీ కార్యకర్తలకు అందరికీ అండగా నేను ఉంటానని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బిజేపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు, కార్యకర్తలు 100కు పైగా ఆదివారం కాంగ్రెస్ లో చేరగా వారికి ప్రణవ్ బాబు కంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి ఎన్నికల్లో నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా ఓట్లు వేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన పార్టీ కార్యకర్తలను



కోరారు. పార్టీలో అతర్గత విభేదాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పార్టీ కార్యకర్తలందరూ ఒక్కతాటిపై నడిచి పార్టీని పటిష్టపరు చుకోవాలని సూచించారు. అలాగే పార్టీ అభివృద్ధితో పాటు గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా పరిష్కరించు కునేందుకు తన సహకారం తీసుకోవాలని సూచిం చారు. అందరికీ అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన చల్లూరు, నర్సింహులపల్లి, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచులు క్యాదాసు రాజమల్లయ్య, రాచమల్ల కుమార్ తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులతో పాటు గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఏలె మధూసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, తాండ్ర లక్ష్మణ్ తో పాటు పలువురు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబును పలువురు శాలువాతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్ రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, జీడి దేవేందర్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, సతీష్ గౌడ్, నల్ల కొండాల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, గట్టయ్య, కోమల్ రెడ్డి, కుమార్, యాదగిరి, జైపాల్ రెడ్డి, హరీష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో ప్రవేట్ లాడ్జిలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు

**సూర్య, వేములవాడ టౌన్**

ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం వేములవాడ పట్టణంలో మహాశివరాత్రి జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి లాడ్జిలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, గదులను అద్దెకు తీసుకునే భక్తుల వివరాలను ఆధార్ కార్డు తదితర వివరాలు సేకరించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో వేములవాడ రూరల్ సీఐ కృష్ణకుమార్, చందుర్తి సిఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మెడికవర్ ఆసుపత్రి సేవలు అభినందనీయం

**- నగర మేయర్ సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కార్పొరేట్ సామాజిక బాధ్యతగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి చేస్తున్న ఉచిత వైద్య సేవలు అభినంద నీయమని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఆదివారం 52 వ డివిజన్ లో కార్పొరేటర్, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అఖిల్ ఫిరోస్ నేతృత్వంలో ముకరంపుర మదీనా మజీద్ సమీపంలోని కేకే హైస్కూల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. సుమారు 300 మందికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరంలోని పేద ప్రజలు నివసించే అన్ని డివిజన్లో మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బీపీ, షుగర్ పరీక్షలతోపాటు ఖరీదైన గుండె వైద్యానికి సంబంధించిన ఈసీజీ, 2డి ఇకో టెస్టులు, గుండె, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ వైద్యుల కన్సల్టేషన్, ఉచిత మందులు ఇస్తూ వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైద్య సేవలతో పాటు క్రమం తప్పకుండా హెల్త్ టాక్ లు ఏర్పాటు చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా సడెన్ హార్ట్ ఎటాక్ లతో ఎవరు చనిపోకూడదనే ఉద్దేశంతో సిపిఆర్ శిక్షణను రెగ్యులర్గా ఇస్తూ సుమారు పదివేల మందికి సిపిఆర్ పై అవగాహన కల్పించారని వెల్లడించారు. మెడికవర్ ఆసుపత్రి నిరుపేదల కోసం అందిస్తున్న వైద్య సేవలను అందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, డివిజన్ ప్రెసిడెంట్ అజీముల్లా ఖాన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ రామనాథం, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కార్తీక్, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిష్టా రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ వార్ల ఆశీస్సులతో చొప్పదండి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



మండల కేంద్రంలోని దుర్గా భవాని ఆలయంలో జరుగు తున్న మండల పూజా కార్యక్ర మం లో చొప్పదండి శాసనస భ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రె స్ నేతలతో కలసి పాల్గొన్నారు. అనంతరం మండలంలోని రేవెల్లి గ్రామంలో జరుగుతున్న పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం అమ్మవార్ల ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్తప్రసన్న రెడ్డి, జిల్లా బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగన్న, ఎంపిటిసి కూకట్ల తిరుపతి, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, చిలుక లింగయ్య, కట్టెకోల లక్ష్మన్, మావురం రాములు, నల్లాల అఖిల్, రమణారెడ్డి, కొత్తూరు అజయ్, కుమారస్వామి, పెరుమాండ్ల రవి, సంబోజీ సునీల్, పెద్ది రాజేందర్, మారం శ్రీనివాస్ యాదవ్, ఎల్లాల ఆదిరెడ్డి, ఈర్ల స్వామి, బూస భీమయ్య, మణిశంకర్ రెడ్డి, రాజన్నల తిరుపతి, వెల్మ కృష్ణారెడ్డి, ఈర్ల కుమార్, మోహన్ గౌడ్, కళ్యానపు శ్రీనివాస్, గుండేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు సోమవారం నుండి ప్రారంభమవుతున్న గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు విజయవంతం గా నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సూచించారు. ఆదివారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ పదేళ్లలో బిజెపి మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడానికి బిజెపి జాతీయ నాయకత్వం గావ్ చలో అభియాన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలోని బిజెపి జాతీయ,రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పార్టీ అనుబంధ మోర్చ బాధ్యులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ప్రోగ్రాం ను విజయవంతం చేయాలన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం లో గావ్ చలో కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. బిజెపి బాధ్యులు తమ తమకు కేటాయించిన గ్రామాలకు సోమవారం తరలి వెళ్లాలని సూచించారు. బిజెపి మోడీ ప్రభుత్వ పాలన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పల్లెల్లోని ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో , గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని జాతీయ నాయకత్వం చేపట్టిందన్నారు.

## గొర్రెల కాపరిపై ఎలుగుబంటి దాడి

**సూర్య ఎల్లారెడ్డిపేట / రాజన్న సిరిసిల్ల**



ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండకు చెందిన గొర్రెల కాపరి గుగులోతు హరిలాల్ పై ఎలుగుబంటి దాడి చేయగా వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి . పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్ తరలించారు.

# మహిళలు క్యాన్సర్ అవగాహన.. నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్సిట్యూట్, చల్మేడ క్యాన్సర్ ఇన్సిట్యూట్ ల సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆదివారం కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని కార్పొరేటర్లు, ఇతర నాయకులు ఉచిత క్యాన్సర్ శిభిరానికి ఎక్కువ సంఖ్యలో మహిళలను తీసుకొచ్చి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ వ్యాధి చాపకింద నీరులా ఎక్కువ మందికి వస్తున్నందున ముందస్తుగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిభిరంలో పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు తో పాటు కార్పొరేటర్లు గుగిల్ల జయశ్రీ, పిట్టల వినోద, వాల రమణ రావు, మేచినేని పవన్ రావు, గంట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 25 ఏళ్ల తర్వాత అ'పూర్వ' విద్యార్థుల కలయిక

**సూర్య సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలో ప్రగతి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1999-2000 వ సంవత్సరంలో తెలుగు మీడియం లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ ఒకే వేదిక వద్దకు చేరడంతో, వారిలో ఆనందోత్సవాలు వెల్లువెత్తాయి. ఒకే వేదిక మీదికి రావడంతో ప్రస్తుతము ఎవరు ఏమి చేస్తున్నారు, తమ కుటుంబాల గురించి ఉత్సాహంగా చెప్పుకున్నారు. సహపంక్తి భోజనాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, డైరెక్టర్ మిర్యాల రాజిరెడ్డి, మిర్యాల నాగరాజకుమారి, దేవేందర్ రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.